ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 09 | ఫిబ్రవరి | 2025
పేజీలు 8

## టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించాలి

### మంచిర్యాల కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే దిశానిర్దేశం



ప్రజాపక్షం/ రెబ్బెన : పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం రెబ్బెన మండలంలోని గంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి గదిలోకి వెళ్లి గణితంలో విద్యార్థులకు మెలుకువలు నేర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేదించేందుకు ఇష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు. ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని చేరేందుకు తగిన కృషి చేయాలని సూచించారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# బిసి జాబితాలో బిసిలను చేర్చడం ప్రమాదం



**-కుల గణనలో బిసిల జనాభా తగ్గించడం పెద్ద కుట్ర..**

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః బిసి జాబితాలో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ మరో సారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కరీంనగర్‌లోని రాంనగర్ చౌరస్తా నుంచి గీతాభవన్ చౌరస్తా వరకు పట్టభద్రుల సంకల్ప యాత్ర నిర్వహించారు. మెదక్, ఆదిలాబాద్ ఎంపిలు రఘునందన్ రావు, గోడం నగేష్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమనారెడ్డి, పాల్వాయి హరీష్‌బాబు, రామారావు పటేల్, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

మెయిన్‌లో..

## వివిధ అంశాలపై అధ్యయనం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : తమ శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయిలో వివిధ అంశాల అధ్యయనం కోసం నిజామాబాద్‌కు హాజరైన మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం పర్యటన శనివారం ముగిసింది. 30 మందితో కూడిన అధికారులను జరిపించారు.మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, సుంకెట్, దొన్కల్, నందిపేట్ మండలంలోని సిద్ధాపూర్, వన్నెల్(కె), వెల్మల్ గ్రామాలతో పాటు జిల్లా కేంద్రంలో ప్రొబెషనరీ అధికారులతో కూడిన బృందాలు ఎనిమిది రోజుల పాటు వివిధ వర్గాల వారిని కలిసి వారి పని తీరును, ఆయా కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. క్షేత్రస్థాయి అధ్యయనాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ట్రేనీ అధికారులు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్‌లను కలిసారు. డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న కార్యకలాపాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలవుతున్న తీరు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఉపాధిహామీ కూలీలు, వ్యవసాయ కూలీలు తదితరుల పనితీరును క్షేత్రస్థాయి సందర్శనలో పరిశీలించిన అంశాలను తెలిపారు.

# ఒపి, డయాలసిస్ యూనిట్ల తరలింపునకు ప్రణాళిక

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : జిల్లా జనరల్ ఆసుపత్రి లోని ఓపి కాంప్లెక్స్, డయాలసిస్ యూనిట్ లను ఎంసిహెచ్‌లోకి తరలించేందుకు కట్టుదిట్టమైన ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని ఎంసిహెచ్ ఆసుపత్రి, పెద్దపల్లి మండలం లోని బొంపల్లి పెద్ద గుట్ట లోని పంపింగ్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా

మిగతా 8లో..

# మొక్కలు సిద్ధం చేయండి



### నిర్మల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**- వనమహోత్సవం విజయవంతానికి కృషి చేయండి..**

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం నాటికి నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శనివారం దిలావార్ పూర్ మండలంలోని న్యూ లోలం గ్రామంలో పర్యటించారు.మొదట గ్రామంలో పర్యటించారు.మొదట గ్రామంలో గల నర్సరీని సందర్శించి నర్సరీలో పెంపతున్న మొక్కలను పరివీలించారు. గ్రామ పంచాయతీ

మిగతా 8లో..

## నేడు పల్లవిలో స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఈనెల 9న ఆది వారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి పల్లవి మోడల్ స్కూల్ లో స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభిస్తు న్నట్లు కరస్పాండెంట్ శోభారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో స్కేటింగ్, బాస్కెట్ బాల్, ఆర్చరీ, జావెలిన్ త్రో, అథ్లెటిక్స్, వాలీ బాల్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ ఆటలపై ప్రతీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10:30 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొ న్నారు. మిగతా వివరాలకు 9849122772, 9676387766, 9676037766 నెంబర్లలో సంప్రదించాలని లేదా నేరుగా పాఠశాలలో కూడా సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఫర్టిలైజర్ షాపు తనిఖీ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేషన పల్లి గ్రామంలోని సతీష్ ఫెర్టిలై జర్ షాపును శనివారం మండల వ్యవసాయ అధి కారి అనూష అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ షాప్ లోని రికార్డులు ఏవో తనిఖీ చేశారు. గోదాములలో నిలువలను పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఎరు వులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

## వ్యవసాయ మోటార్ చోరీ

**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలో వ్యవసాయ మోటార్ చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. మొలంగూర్ గ్రామానికి చెందిన పొద్దుటూరి సుభాష్‌రెడ్డి, దాసరి శ్రీనివాసులు ఎస్సారెస్పీ ఉపకాల్వపై వ్యవ సాయ మోటార్లు బిగించి పొలాలకు సాగునీరు పారిస్తున్నారు. శుక్రవారం నడిచిన విద్యుత్ మోటార్లు శనివారం తెల్లవారుజామున వచ్చి చూసే వరకు రెండు మోటార్లు కనిపించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా 3 రోజుల క్రితం మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల రమేష్ వ్యవసాయ మోటార్ చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. వ్యవసాయ మోటార్లు దొంగత నంపై కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు తెలిపారు.

## అడ్రియాల లాంగ్వాల్ ప్రాజెక్టు సందర్శన



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం ఆర్ జి త్రీ అడ్రియాల లాంగ్వాల్ ప్రాజెక్టును మంథని కోర్టు జడ్జి ఎం. స్వాతి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అడ్రియాల లాంగ్వాలు ప్రాజెక్టు ఆఫీ సర్ కె. నాగేశ్వర్ రావు జడ్జి స్వాతికి పుష్ప గుచ్ఛంతో ఆహ్వానం పలికి వారికి అడ్రియాల లాంగ్ వాల్ మైన్ యొక్క విశిష్టత మరియు మైన్ యొక్క పనితీరును వివరించారు. తదనంతరం స్వాతి అడ్రియాల మైన్ అండర్ గ్రౌండ్ లో లాంగ్వాల్ యంత్రాల పనితీరు నీ సందర్శిం చారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్. యాదయ్య అర్జీ త్రీ సీనియర్ సెక్యూరిటీ ఆఫీ సర్ షబ్బీర్ పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం, ఎన్టీపీసీ, ఎఫ్ సీఐ, అంతర్గాం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్, దివంగత సభ్యుడైన కడమండ దినేష్‌కుమార్(డేవిడ్) కుటుంబసభ్యులకు రూ.20 వేలు నగదు, 50 కిలోల బియ్యాన్ని శనివారం అందజేశారు. దినేష్‌కుమార్ ఆనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఆయన కుటుంబసభ్యులను అసోసియే షన్ ప్రతినిధులు, సభ్యులు పరామర్శించి చేయూతను అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుమ్ముల నవీన్‌కుమార్, కోశాధికారి మెండె శివశంకర్, జిల్లా అసోసియేషన్ సలహాదారుడు మోదుంపల్లి రామస్వామి, సీనియర్ ఫోటోగ్రాఫర్ గొల్ల పల్లి రామలింగం, ఫోటోగ్రాఫర్స్ మోసం ప్రసాద్, సుధ మల్ల రవికుమార్, గ్రీన్‌కుమార్, మడక తిరుపతి, పెద్ద పల్లి నవీన్‌లు పాల్గొన్నారు.

## యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి..

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. యాసంగి సీజన్ లో సాగు విస్తీర్ణం, రైతుల అవ సరాలను పరిగణనలోకి తీసుకుని 37000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని ప్రణాళికలు తయారు చేసి సరఫరా కోసం అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని అన్నారు.మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, జిల్లా కోపెరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్, రైతు ఉత్పత్తిదారుల సంస్థలుద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకురావ డానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత ఉందని వచ్చిన వార్త పూర్తిగా అవాస్తవమని, రైతులు యూరియా కొరకు బారులు తీయడం అనేది పెద్దపల్లి జిల్లాలో ఎక్కడా జరగడం లేదని , యూరియా అమ్మ కాలు జరిగే ప్రక్రియ లో భాగంగా ఈపాస్ మెషిన్ లో రైతుల వేలి ముద్రలు తీసుకొని, తదుపరి కాష్ కౌంటర్ లో నగదు చెల్లించి పక్కన వున్నా గోడౌన్ లో యూరియా బస్తాను తోసుకోవడం జరుగుతుందని, ఈ ప్రక్రియ లో వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయం ఎక్కడైనా లేనపుడు కొంత సమయము పట్టడం జరుగు తుందన్నారు. యాసంగి సీజన్ లో అక్టోబర్ 1,2024 నుండి ఫిబ్రవరి 8,2025 వరకు 28293 మెట్రిక్ టన్నుల యూరియా మన జిల్లాకు రావడం జరిగిందని, రైతులకు ఇప్పటి వరకు 22 వేల 720 మెట్రిక్ టన్నులు అమ్మడం జరిగిందని, జిల్లాలో ప్రస్తుతం 5573 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నా యని, ఫిబ్రవరి మార్చ్ నెలలో మరో 11 వేల 531 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు వస్తుందని కలెక్టర్ తెలిపారు.రైతుల అవసరాలను సకాలంలో తీర్చేందుకు మార్క్ ఫెడ్ వద్ద 2759 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగిం చేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.

## కులగణనతో.. దేశం చూపు తెలంగాణ వైపు..

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేప ట్టిన కులగనన కార్యక్రమం దేశం చూపు తెలంగాణ వైపు చూసేలా చేసిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. శనివారం హాలో రా అంతటి అన్నయ్య గౌడ్ నివాసంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీ గిరి శ్రీనివాస్ తో కలిసి పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో భాగంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవా డికి అందాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి కులగనన చేపట్టి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చరిత్రలో నిలిచిపో యిందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 33 శాతం ఉన్న రిజర్వేషన్ ను 10 శాతం తగ్గించి 23 శాతం చేసిందని, ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు నోరు ఉందని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ప్రజలు ఎవరు నమ్మే స్థితిలో లేరన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలను ఆనగదొక్కి ఇప్పుడు కపట ప్రేమ చూపిస్తున్నా రని అన్నారు. బీసీలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వే షన్ చేయడం ఎంతో గొప్పదని, మాదిగ ,మాల ఉపకు లాల అందరికీ న్యాయం చేశారని సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటులో బీసీలకు జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో రిజర్వేషన్ ను బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దున్నపోతుల రాజయ్య, ఎండి రఫీక్, గాదాసు రవి తదితరులు ఉన్నారు.

## మోదీ అంటేనే దేశ ప్రజలకు ఓ విశ్వాసం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** భారత ప్రధానమంత్రి ఇప్పుడు అంటేనే దేశ ప్రజలకు ఒక విశ్వాసం అని బిజెపి పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి ఘన విజయాన్ని పొందిన సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని తెలంగాణ చౌరస్తా కూడలిలో బాణా సంచలు కాల్చి, సీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ముఖ్యఅతిథిగామాట్లాడుతూ అంచ నాలకు తగ్గట్లుగానే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆధి కృతను చూపిస్తూ విజయం పథంలో దూసుకుపో యింది అని అన్నారు. బీజేపీకి ఇది చారిత్రాత్మక విజ యమని తెలిపారు. ఆప్‌ను చిత్తుగా ఓడించడం గొప్ప ఆనందం ఇచ్చిందని తెలిపారు. గత ఎన్నికల తీర్పునకు భిన్నంగా డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. మరోసారి మోదీ నాయకత్వానికి ఢిల్లీ ఓటర్లు జైకొట్టారని అన్నారు. ఆప్ వాగ్దానాలను ప్రజలు విశ్వసించలేదని అన్నారు. ఆప్ నేతలు అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు. సామాన్యుడిని అని చెప్పుకునే కేజ్రీవాల్ ఆడంబరాలకు పోయి అవినీ తికి పాలనలో కురుకుపోయారు అన్నారు. పోటీ చేసిన స్థానంలో గెలుపుకోసం ఆరాటపడే స్థాయికి కేజ్రీవాల్ దిగజారిపోయారు.పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియామకం అయిన తరువాత మొదటిసారి సుల్తానాబాద్ కు రావడం వలన బిజెపి శ్రేణులుసన్మానించారు. సుల్తానాబాద్ మున్సిపా లిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి పెద్దపల్లి జిల్లా నాయకులు సౌదరీ మహేందర్ యాదవ్, కొమ్ము తిరు పతి యాదవ్, చాతరాజు రమేష్, లంక శంకర్, కామని రాజేంద్రప్రసాద్, ఎల్లంకి రాజు, సట్టు శ్రీనివాస్, సట్టు మహేందర్, మెండ శంకరయ్య, ఎగోలపు మల్లికార్జున్, ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, చిట్టవేనీ సదయ్య, కొల్లూరి సంతోష్, శేకర్ మాస్టర్, గుడ్ల వెంక టేష్, బుసరపు సంపత్, పల్లె తిరుపతి, కందునూరి కుమార్, వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుల నియామకం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా మహిళా కాం గ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులను నియమించి శనివారం హైదరా బాద్‌లోని గాంధీభవన్‌లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు మొగిలి సునీతారావు చేతుల మీదుగా అందజేశారు. హుజు రాబాద్ టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎముల పుష్ప లత, జమ్మికుంట టౌన్‌కు పూదరి రేణుక, చొప్పదండి టౌన్‌కు గుంటి స్వరూప, చిగురుమామిడి మండలానికి పోలు స్వప్న, హుజురాబాద్ మండలానికి పుల్ల రాధమ్మ, చొప్పదండి మండలం చిలుముల స్వప్న, తిమ్మాపూర్ మండలం రాచపల్లి సరితలను మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాల్లుగా నియమించారు. ఎండి హసీనా, మారుపాక మంజుల, ఎన్నం రజితారెడ్డి, కాల్వ స్వప్నలను కరీంన గర్ జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా, మానకొండూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కవ్వ పద్మను నియమించి నియామక పత్రాలను అందజేశారు. ప్రతి మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి కృషి చేయాలని కోరారు.

## ఆకట్టుకున్న ఐపిఎస్ ప్రీ పేస్ట్ గేమ్స్



**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ప్రీ పేస్ట్ గేమ్స్ విద్యార్థిని విద్యార్థులతో పాటు చూపరులను ఆకట్టుకున్నాయి. సుల్తానాబాద్ స్థానిక ఇండి యన్ పబ్లిక్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ప్రీ పేస్ట్ కార్యక్రమంలో నర్సరీ,ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులకు, తల్లిదం డ్రులకు రన్నింగ్, ఫ్రాగ్ జంప్, బుక్ బ్యాలెన్స్, మ్యూజికల్ చైర్ మొదలైన ఆటలను నిర్వహించారు.చిన్నారులు వివిధ వేషధారణ లతో అలరించారు.చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనబ రచాలని, తల్లిదండ్రులు కూడా చిన్నారులను క్రీడలపై మక్కువ పెంచుకునేలా చేయాలని సూచించారు. క్రీడల వలన కలిగే లాభా లను వివరించారు.క్రీడా పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## బిసి కులగణన తప్పుల తడక



**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కుల గణన పూర్తిగా తప్పుల తడక అని మున్నూరు కాపు సంఘం కొండ దేవయ్య పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల కాపులున్నప్పటికి ఇప్పుడు కేవలం 13 లక్షల 60 వేలు మాత్రమే ఉన్నట్లుగా చూపించడం సరికాదన్నారు. 2014లో చేసిన సర్వేలో 28 లక్షల మున్నూరు కాపులున్నట్లు సర్వేలు వెల్లడించగా ఇప్పుడు తప్పుడు లెక్కలు చూపిస్తూ ప్రభుత్వం తన పబ్బం గడుపు కోవాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ మాట్లాడుతూ సమగ్ర సర్వే సరిగ్గా నిర్వహించలేదని, బిసి కులగణన పూర్తిగా తప్పని, ప్రస్తుత సర్వేలో 15 లక్షల మందిని తగ్గించి చూపించారని ఆయన ఆరోపించారు. బిసిలు రాజకీయంగా ఎదుగుతున్నారనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల వివక్ష చూపుతుందన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం బిసిల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. సర్వే తిరిగి చేయాలని, లేని పక్షంలో ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. మున్నూరు కాపు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, రాష్ట్ర మున్నూరు కాపు యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవుల శ్రీనివాస్, మ్యాదం శివకాంత్, మహేష్, శ్రావణ్ ఉన్నారు.



## బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా కవ్వ పద్మ

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కవ్వ పద్మ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా రెండవ సారి నియామకమయ్యారు. ఆమె నియామకం పట్ల మండలంలోని మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకం పట్ల కృషి చేసిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు, మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్,మండలఅధ్యక్షుడుగోపగోనిబసవయ్య గౌడ్‌లకు కవ్వ పద్మ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** సిర్పూర్(టి) మండల కేంద్రంలోని మేషన్ కాలనీలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన రోడ్డు లేకపోవడంతో రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. రోడ్లపై నీరు నిలిచిపోవడం, బురదమయం కావడం వంటి సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో నివసించే విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల కాలనీలో అభివృద్ధి కూడా కుంటుపడింది. కొత్త ఇళ్లు నిర్మించాలన్నా, ప్రారంభించాలన్నా ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు. దీని వల్ల కాలనీ ఆర్థికంగా కూడా వెనుకబడిపోయింది.అధికారులకు అనేక సార్లు విన్నవించినా ఫలితం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు వచ్చి రోడ్డు వేస్తామని హామీ ఇచ్చి వెళ్తున్నారని, ఆ తర్వాత పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తర్వాత పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మేషన్ కాలనీలో రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రీడా పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియం నెంబర్ వన్ గ్రౌండ్‌లో బిఆర్ఎస్ బెల్లంపల్లి యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ ఆద్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం మాజీ ఎంఎల్‌ఏ చిన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహాభావాన్ని పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని, ప్రతీ ఒక్కరు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, యువతలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి క్రీడా పోటీలు ఏర్పాటు చేసిన సబ్బని అరుణ్‌కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ తాజామాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ, కొమ్మెర లక్ష్మణ్, నాయకులు మద్దెల గోపి, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం.. రమణీయం.. మత్స్య గిరీంద్రుడి కల్యాణం



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం కొత్తగట్టు గుట్టపై వెలసిన మత్స్యగిరీంద్ర స్వామి కళ్యాణం శనివారం భూదేవి,నీలాదేవీలతో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య కమనీయం.. రమణీయంగా జరిగింది. కొత్తగట్టు గుట్టపై వెలసిన మత్స్యగిరీంద్ర స్వామి కళ్యాణం సందర్భంగా తెల్లవారు జామున స్వామివారికి సుప్రభాతం, నిత్యారాధాన, మూలవరులకు పంచామృత అభిషేకం, ఉదయం 9 గంటలకు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విక్ వరుణం, దేవతావ్వానం, వాస్తుపూజ, పటాధివాసం, ధ్వజారోహణం, గరుడ బలి కార్యక్రమాలు వేదపండితులు నిర్వహించారు. మత్స్యగిరీంద్ర స్వామి కళ్యాణం, మృగశిర నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశ సుముమూర్తమున భూదేవి, నీలాదేవిలకు మధ్యాహ్నం యజ్ఞచార్యులు చిమిరాల రామకృష్ణమాచార్యులు, ఆలయ అర్చకులు, శేషం మురళీధరచార్యులు, శేషం మాధవచార్యుల ఆద్వర్యంలో నిర్వహించారు. వరుడు తరపున పూర్వ సాంప్రదాయ ప్రకారం (స్వామివారికి) వీణవంక మండలం బేతికల్ గ్రామానికి చెందిన విడపు వంశాస్తులు పుస్తె మట్టెలు తీసుకురాగా ఆలయ అర్చకులు ధర్మకర్తల మండలి ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయ,అర్చకులు, చైర్మన్, ఈవో ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించి బ్రహ్మోత్సవాల నడుమ కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మండపంలో కళ్యాణతంతు నిర్వహించగా తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు నిల్చుని ఇబ్బందులు పడ్డారు. కళ్యాణానికి వచ్చిన భక్తులు దేవదాయశాఖ అధికారుల తీరుపై, పాలక మండలి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కళ్యాణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, ఎంపిడివో కృష్ణ ప్రసాద్, ఏపి శారదా, ఈవో సుధాకర్, ధర్మకర్త మండలి, భక్తులు పాల్గొన్నారు.

## గిరిజన పల్లెల్లో సమస్యలు పరిష్కరించే 'అశోకుడు'



**ప్రజాపక్షం/ముత్తారం :** గుట్టల్లో,అటవీ ప్రాంతంలో ఉన్న ఆ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్య, వాటర్ సమస్య వచ్చిన అన్ని తానై సంబంధిత అధికారులకు ఇక్కడి సమస్యను చేరవేసి తానే సొంత తెలివితేటలతో గ్రామంలోని సమస్యలు పరిష్కరిస్తూ గిరిజన ప్రజల మన్ననలు పొందుతున్న మాజీ వార్డు సభ్యుడు ముంజం అశోక్ పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామంలో సుమారుగా 50 కి పైగా గిరిజన కుటుంబాలు ఉన్నవి. ఐదు కుటుంబాలు ఎస్సీ కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నారు.అయితే గ్రామానికి ఏదైనా విద్యుత్తు సమస్య, తాగునీరు సమస్య, అనారోగ్య సమస్యలు వచ్చిన గ్రామంలో గతంలో వార్డు మెంబర్ గా పనిచేసిన మాజీ వార్డు సభ్యుడు ముంజం అశోక్ అనే యువకుడు గ్రామంలో నెలకొన్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం విద్యుత్తు వీధి దీపాల సమస్య రాగా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వీధి దీపాలను ఏర్పాటు చేశారు. అలాగే గ్రామంలో నెలకొన్న వాటర్ సమస్య పరిష్కరించి గిరిజనుల ప్రజలచే శభాష్ అనిపించుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తున్న అశోక్‌కు గ్రామపంచాయతీ నుండి గౌరవ వేతనం అందిస్తే తనకు జీవనోపాధి కలుగుతుందని అశోక్ సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

## ప్రజలకు మరింత విశ్వాసం పెరిగింది

**ప్రజాపక్షం/రామగిరి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో దేశంలో పరిపాలన సాగిస్తున్నారానడానికి ఢిల్లీ గెలుపే నిదర్శనం అని బిజెపి నాయకుడు మల్లారపు అరుణ్ కుమార్ అన్నారు. దేశ ప్రజల సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడుతూ ముందడుగు వేస్తున్నారనీ ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ శనివారం ఘన విజయం సాధించడం ఢిల్లీ ప్రజలు మోడీ పై పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనమని డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయనీ ఢిల్లీ అభివృద్ధికీ బిజెపి ఎప్పుడూ ముందే ఉంటుందనీ ఈ విజయం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజలకు చేరువవ్వాయనీ,నరేంద్ర మోదీ పై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయమే అని బిజెపి నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ విజయంతో తెలంగాణ రాష్ట్రం లో రానున్న స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బిజెపి గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

## పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలి



**ప్రజాపక్షం/రామగిరి :** భూపాలపల్లి సివిల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలని జిఎం రాజేశ్వర్ రెడ్డి కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న శనివారం వినతిపత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన సీఎం పీఎఫ్ చిట్టీలు ఇవ్వాలని అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుడు ఒక్కరోజు పనికి రాకపోతే 720 రూపాయలు చేసిన వేతనం నుండి రికవరీ చేయడానికి నిలుపుదల చేయాలని నేతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో ఆల్ ఇండియా ఐఎఫ్టుయు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ స్టేట్ ఐఎఫ్టియు అధ్యక్షుడు ఐ.కృష్ణ ఉన్నారు.

## నియామకంపై హర్షాతిరేకం

**ప్రజాపక్షం/జైపూర్ :** జైనూర్ మండలంలోని గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు పాత శ్రీకాంత్‌ని శనివారం ఆదివాసి యువజన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నామని ఆదివాసి నాయకత్వం హక్కుల పరిరక్షణ కమిటి రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న తెలియజేశారు. ఈ సందర్భంగా గంజి రామన్న చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా పాత శ్రీకాంత్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో నాయక పోడు జాతి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉందని, నాయకపోడు నివాసాలు ఉండే గ్రామాలలో తాగునీటి సమస్య గ్రామాలకు రోడ్డు లేక విద్య, వైద్యం ఉపాధి లేక నిరుపేదరికంలో జీవనం సాగిస్తూ బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన జాతిని చైతన్య పరిచి ప్రభుత్వ పథకాలు అందే విధంగా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందరికి అందే విధంగా నిరంతరం గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యవంతం చేసి వారు అభివృద్ధి చెందే విధంగా కృషిచేస్తానని తెలిపారు. మండలంలోని యువ కాంగ్రెస్ నాయకుడికి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి పదవి రావడంతో తన అభిమానులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# రాజీ లేని పోరాటాలకు సిద్ధం కావాలి



**ప్రజాపక్షం/కాసిపేట :** సింగరేణిలో పనిచేసే కార్మికులకు పనిచేసే ప్రదేశాల్లో సరైన పనిముట్లు లేక అధిక పని భారంతో మానసిక ఆవేదనకు గురవుతున్నారని, కోల్ మైన్స్ రెగ్యులేషన్ ప్రకారంగా వర్క్ నామ్స్ అమలు పరచాలని ఎఐటియూసి కేంద్ర ఉపాధ్యాక్షులు మిట్టపల్లి వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం సింగరేణి కాలర్స్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియూసి) ఆధ్వర్యంలో కాసిపేట 2వ ఇంక్లైన్ పై ఫిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఉపాధ్యాక్షుడు మిట్టపల్లి వెంకటస్వామి, బెల్లంపల్లి బ్రాంచ్ ఇంచార్జ్ చిప్ప నర్సయ్య, బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్‌లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులకు పని ప్రదేశాల్లో సరైన పనిముట్లు, డబుల్ స్టాఫ్ రేకులు, డ్రిల్ రాడ్స్ సేఫ్టీ గ్లౌజులు, బూట్లు లేక కార్మికులు అధిక పని భారంతో మానసిక ఆవేదనకు గురి అవుతున్నారని అన్నారు. కూల్ మెంట్స్ రెగ్యులేషన ప్రకారం వర్క్ నన్స్ అమలు పరచాలని, బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేసే లారీలు సమయానికి అందుబాటులో లేక డంపింగ్ చేయడం వలన బొగ్గు నాణ్యత తగి సంస్థకు నష్టం కలుగుతుందని అన్నారు. వెంటనే పై స్థాయి అధికారులు ట్రాన్స్పోర్ట్ విషయంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. గుర్తింపు సంఘంగా స్ట్రక్చర్ మీటింగ్ జరపాలి కానీ స్ట్రక్చర్ మీటింగ్ జరపడం లేదని, ఒకసారి జరిగిన స్ట్రక్చర్ మీటింగ్‌లో జరిగిన ఇంప్లిమెంట్ జరగడం లేదని అన్నారు. సింగరేణిలో పై స్థాయి డైరెక్టర్లు లేక కార్మిక సమస్యలపై డైరెక్టర్ సమావేశాలు నిర్వహించలేకపోతున్నారని, దానివల్ల అనేక సమస్యలు పేరుకుపోతున్నాయని విమర్శించారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోవడం వల్లనే డైరెక్టర్లు అలాగే సిఅండ్ఎండిని నియమించే విషయంలో ఆలస్యం జరుగుతుందని వెంటనే డైరెక్టర్లను అలాగే పూర్తిస్థాయి సిఅండ్ఎండిని నియమించాలని పేర్కొన్నారు. పారిశ్రామిక విధి విధానాలపై కార్మికుల యొక్క హక్కుల సాదన కోసం రానున్న రోజుల్లో సింగరేణి వ్యాప్తంగా సేవ్ సింగరేణి అనే నినాదంతో కార్మికులందరిని చైతన్య పరిచి రాజకీయ జోక్యాన్ని అడ్డుకుంటామని అన్నారు. కొన్ని జాతీయ సంఘాలు కుట్రపూరితంగా అర్థంలేని తప్పుడు ఆరోపణలతో ఎఐటియూసిపై నిందలు వేస్తున్నారన్నారు. ఈ ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. అనంతరం ఎఐటియూసి యూనియన్‌లో 13 మంది ఉద్యోగులకు కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఫిట్ కమిటి ఉపాధ్యాక్షుడు కొండపల్లి నర్సయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరి బొద్దుల వెంకటేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సుభాష్, చంద్రబోష్, జోగు కేతన్, రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన

## పిఒలు, ఎపిఒల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఈనెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. ఎలాంటి సందేహాలున్నా శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా కేంద్రంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో శనివారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓలు, ఎపిఓలనుద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతిఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే శాసనమండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలున్నందున ఓపిగ్గా సంయమనంతో వ్యవహ




రిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ సమయం ఉంటుందని, గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూలైన్‌లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందుగానే ఈ నెల 26న ఉదయం 8 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని చెక్ లిస్ట్‌లో పొందుపర్చబడిన దానికనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరి చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్‌ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధులపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకుని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని కరీంనగర్‌లోని రిసెప్షన్ సెంటర్‌లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పిఒలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్‌లలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పిఒలు, ఎపిఒలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు హన్మాండ్లు, వర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో నిజామాబాద్ ఆర్‌డిఒ రాజేంద్రకుమార్, నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు, పిఒలు, ఒపిఒలు పాల్గొన్నారు.

# బిజెపిపై ప్రజలకున్న విశ్వాసమే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు

## బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

ప్రజాపక్షం/చొప్పదండి:ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో బిజెపిపై ప్రజలకున్న విశ్వాసం మరోసారి రుజువైందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డబుల్ ఇంజన్ నినాదంతో ఢిల్లీలో బిజెపి 27 సంవత్సరాల కల నెరవేరిందని, అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి రెండు దశాబ్దాల తర్వాత తొలిసారిగా దేశ రాజధానిలో బిజెపి తిరిగి అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బిజెపి వైపు మొగ్గేలా చేసిందని అర్థమౌతుందన్నారు. మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బిజెపికి స్పష్టమైన మెజారిటీని ఇచ్చారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలుగా అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి, సుపరిపాలన చూసి ఢిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారని పేర్కొన్నారు.

# ఢిల్లీలో బిజెపి ఘన విజయం పట్ల హర్షాతిరేకాలు

ప్రజాపక్షం/గంగాధర:ఢిల్లీలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా గంగాధర మండల కేంద్రంలోని చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంపై నమ్మకంతో ఢిల్లీ ప్రజలు బిజెపికి అపూర్వ విజయాన్ని అందించారన్నారు. ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తామని చెప్పినా ఢిల్లీలో ఒక్క సీటు సైతం గెలవలేక పోయిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలోనూ బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్‌సాగర్, సదాల భాస్కర్, శ్రీపతి రాజేంద్ర ప్రసాద్, రెండ్ల శ్రీనివాస్, ఆళ్ల విజయేందర్ రెడ్డి, తాళ్ల రాజశేఖర్, ఆకుల మనోహర్, దయ్యాల ప్రణయ్, మల్యాల పోచయ్య, రాజు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి గెలుపు పట్ల సంబరాలు

ప్రజాపక్షం/ఇల్లందకుంట:ఢిల్లీలో బిజెపి అత్యధిక స్థానాలు గెలిచి ఘన విజయాన్ని సాధించినందుకు గాను బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. రమణారెడ్డి మాట్లాడుతూ కేజ్రీవాల్ పూర్తిగా అవినీతి కుంభకోణాలు చేయడం వల్ల ఢిల్లీ ప్రజలు ఆయనను తిరస్కరించి బిజెపికి పట్టం కట్టారన్నారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బిజెపిదే గెలుపన్నారు. వైస్ ప్రెసిడెంట్ అబ్బిడి తిరుపతిరెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, గురుకుంట్ల సాంబయ్య, గుత్తికొండ రాంబాబు, తాళ్ల పాపిరెడ్డి, ఉప్పు దుర్గయ్య, మురహరి గోపాల్, పుట్ట శ్రీధర్, తోడేటి శ్రీనివాస్, చంద్రమౌళి, గురుకుంట్ల అనిల్, విజయగిరి శ్రీనివాస్, చందగల్ల సురేష్, మంద ప్రణయ్ తదితరులున్నారు.

# నిర్మాణంలో ఉన్న ఇంటిని కూల్చి వేసిన అటవీ అధికారులు

ప్రజాపక్షం/ కౌటాల : మండల కేంద్రంలోని అల్లూరి వసంత్ అనే వ్యక్తి ఇంటిని నిర్మించుకుంటున్న క్రమంలో శుక్రవారం రాత్రి అటవీశాఖ అధికారులు జెసిబి సహాయంతో కూల్చివేశారు. కొన్ని సంవత్సరాల క్రితమే ఇంటి ప్రహరి నిర్మించుకొని ఉండగా అందులో ఇల్లు నిర్మించుకునేందుకు పిల్లర్లు వేయగా మా ఇంటి నిర్మాణ పనులను కావాలనే అటవీ శాఖ అధికారులు నాపై కక్ష్య కట్టి ప్రహరి గోడను, పిల్లర్లను కూల్చి వేసినట్లు బాధితుడు తెలిపాడు. పగటి పూట కూల్చి వేతలు చేయకుండా రాత్రిపూట చేయడంలో అంతర్యం ఏమిటని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై సిర్పూర్ రేంజ్ ఎఫ్‌ఆర్‌ఒ ఇక్బాల్‌ను వివరణ కోరగా కౌటాల సెక్షన్ పరిధిలోని 162 కంపార్ట్మెంట్లో అక్రమ కట్టడాలు నిర్మించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు అందులో భాగంగానే నిర్మాణంలో ఉన్న ఇంటిని కూల్చి వేసినట్లు ఆయన తెలిపారు. దానికి ముందు అతనికి నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే 162 కంపార్ట్మెంట్‌లో ఇల్లు నిర్మించుకున్న వారందరికీ నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు.

# విద్యార్థులకు ఇంటర్ విద్యపై అవగాహన

ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :పదో తరగతి చదువున్న విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఆఫీస్ అన్నారు. శనివారం సిర్పూర్ (టి) మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఇష్టపడి మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు. ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని చేరేందుకు తగిన కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భూపెల్లి తిరుపతి, జి. రవి, కె. రమేష్, యాకూబ్ పాషా ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మాజీ ఎంఎల్ఏ కృషితోనే రోడ్డు

ప్రజాపక్షం/ కౌటాల: మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప కృషితోనే ప్రధాన రహదారి నుండి కుంబారి వరకు తారు రోడ్డు నిర్మాణం పూర్తయినట్లు డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య అన్నారు. గతంలో ప్రధాన రహదారి నుండి కుంబారికి వెళ్లాలంటే రోడ్డుపైన సర్కస్ ఫీట్లు చేస్తూ వెళ్లాల్సి వచ్చేదని, ఊరు ప్రజల కష్టాలు తీర్చేందుకు ఆయన ఎంఎల్ఏగా ఉన్నప్పుడే గ్రామానికి తారు రోడ్డు కోసం గత ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాట్లాడి కౌటాల గూడెం, ముత్యంపేట పార్డి రోడ్ల మంజూరు కోసం ఎంతో కృషిచేశారని అన్నారు. ఎప్పుడు ప్రజల బాగోగులు గోరే నాయకుని చిత్రపటానికి పాలాభిషేకం చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వసంత్,మనీష్, మధుకర్, సంతోష్, శ్రీను, రమేష్, ప్రభాకర్ గౌడ్, అంజన్న,కుంబారి గ్రామస్థులు ఉన్నారు.

# ప్రతీ ఉపాధ్యాయుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :ప్రతీ ఉపాధ్యాయుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి గమానియెల్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు అందజేసినటువంటి ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్ బోర్డు పనితనం, వాటి ఉపాయోగాలను విద్యార్థులకు ఏ విధంగా తెలియజేయాలనే అంశాలను వివరించారు. ప్రతీ ఉపాధ్యాయులు చాక్పీస్ వాడకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని




ఉపయోగించి విద్యాబోధన చేయవచ్చని, ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ఉపయోగించుకొని విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులలో అభ్యాసన ఫలితాలు త్వరగా సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్లు భరత్, రవికుమార్, లాలాజీ, రాజు, శాంతికుమార్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 'యాదగిరి ఆశయ సాధన కోసం పోరాటం'

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :కామ్రేడ్ యాదగిరి జీవిత పర్యంతము అట్టడుగు ప్రజల అభ్యున్నతి కోసం పోరాడిన మహా వ్యక్తి అని, ప్రభుత్వ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి పీడిత ప్రజల గొంతై పనిచేసిన యాదన్న ఆశయ సాధన కోసం పోరాటమే నిజమైన నివాళి అని ఎం.సుధాకర్ నిజామాబాద్ నగర కార్యదర్శి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అన్నారు. శనివారం స్థానిక కోటగల్లి ఎన్‌ఆర్ భవన్‌లో కామ్రేడ్ యాదగిరి సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమర్జెన్సీని ఎదురించి పోరాడిన వ్యక్తి కామ్రేడ్ యాదగిరి అని అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు దీర్ఘకాలంగా పనిచేసిన వ్యక్తి కామ్రేడ్ యాదగిరి అని



అన్నారు. జిల్లాలో కమ్యూనిస్టులకు ఆదర్శం కామ్రేడ్ యాదగిరి అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ కార్యకర్తలు, నాయకులు, అడ్వకేట్ సుధాకర్, వనమాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల సమ్మేళనం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :తెలంగాణ సాంస్కృతిక కళాసంస్థ 12వ వార్షికోత్సవం సందర్భంగా 11న నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే కళాకారుల ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా కళాకారులు భారీగా తరలిరావలని టీఎస్‌కెఎస్ జిల్లా అధ్యక్షులు పొగరి సంజీవ్ కళాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖ మంత్రులతో పాటు సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల గద్దర్ ముఖ్యఅతిథిగా పాల్గొనున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా భరతనాట్యం, కూచిపూడి, ఒగ్గుడోలు, దీంసా, గుస్సాడి నృత్యాలతో పాటుగా ప్రాచీన కళలైన చిందు, యాక్షగానం కలారూపాలను ప్రదర్శించనున్నారని తెలిపారు.

జిల్లా ఔత్సాహిక కళాకారులు పాల్గొని తమ ప్రదర్శనను ఇచ్చి మన జిల్లా ఖ్యాతికి తోడ్పడాల్సిందిగా కోరారు. పాల్గొన్న కళాకారులకు అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని, ఆట, పాట, మాట, పద్యం, రంగాలను గుర్తిస్తూ కవులను కూడా వెలికితీసే ప్రయత్నం చేస్తున్నామని, కవులు, కళాకారులు తప్పకుండా పాల్గొని కార్యక్రమంలో భాగస్వామ్యం కావలని కోరారు.

## నులి పురుగుల నివారణకు కృషి




**ప్రజాపక్షం/ఎడపల్లి:** విద్యార్థులు, చిన్నారులలో నులి పురుగుల నివారణకు కృషి చేద్దామని వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని రెంజల్, నీలా గ్రామాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించి, డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడారు. నులి పురుగుల వల్ల కలిగే అనర్థాలను వివరించామన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం రోజున 119ఏళ్ల వారికి నివారణ మందులు వేయడం జరుగతుందని వైద్యాధికారి చెప్పారు. వయస్సు మట్టి మాత్ర మోతాదును ఇవ్వాలన్నారు. అల్బెండోజోల్ మాత్రను నమిలి మింగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కట్టా ఆంజనేయులు, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల సోపమలింగం గౌడ్, వై.కిషోర్ కుమార్, విస్తీర్ణ అధికారులు చింతల శ్రావణ్ కుమార్, కరిపే రవీందర్, భీమయ్య, ఈశ్వర్, అనురాధ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగారం అపహరించిన దుండగులు

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలంలోని సిద్దా పూర్‌తాండాలో గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడినట్లు పిట్లం ఎస్ఐ ఎన్. రాజు తెలిపారు. ఆయన తెలిపిన కథనం ప్రకారం సిద్దాపూర్‌తాండాకు చెందిన కేతావత్ కవిత తన భర్త గోపాల్, కుమార్తె క్రాంతికతో కలిసి ఇంటిముందు వాకిట్లో రాత్రి నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని ముగ్గురు దుండగులు వచ్చి ఆమెను బెదిరించి ఆమె ధరించిన రెండు మాసాల బంగారు కమ్మలను అపహరించుకుపోయారని, బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకు నిదర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెళ్ళడించా రు.

## ఎజిఎల్ బ్రేకర్ ప్రారంభించిన ఎస్ఇ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలోని అచ్చంపేట్ సబ్‌స్టేషన్ ఆవరణలో నూతనంగా బ్రేకర్‌ను ఏర్పాటు చేశారు. జక్కాపర్ ఎజిఎల్ బ్రేకర్‌ను కామారెడ్డి సూపరిండెంట్ ఇంజనీర్ శ్రావణ్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్రేకర్ ఏర్పాటు వలన నిజాంసాగర్,అచ్చంపేట్ గ్రామాలకు ఫీడర్ వేరు కావడంతో పాటు బ్రేకర్లు వేరయ్యి విద్యుత్తు అంతరాయం లేకుండా ఉంటుందన్నారు. ఈ మేరకు నూతనంగా బ్రేకర్ ఏర్పాటు చేసిన ఎస్ఈ, ఏడీఈ, ఏఈ, ఎస్ఎల్ఐ, లైన్ ఇన్సిపెక్టర్, లైన్‌మెన్, సిబ్బందిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్లం ఎడిఇ అరవింద్, నిజాంసాగర్ ఎఇ మోహన్, ఎల్ఎల్ఐ మజర్ ఉల్లా, లైన్ ఇన్సిపెక్టర్ శ్రీనివాస్, లైన్‌మెన్ షేర్ అలీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమం స్వచ్ఛభారత్

### అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమమని ఇందులో సుమారు 140 కోట్ల మంది ప్రజలు భాగస్వాములవుతున్నారని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గౌతమ్ రెడ్డి అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం వాల్మీకి ఆవాసం సేవా భారతి లోని విద్యార్థులకు ఆరోగ్య కిట్లను, డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సమాజం కూడా పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. మనం అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఆరోగ్యం అత్యంత ప్రధానమని,మనం ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించడం ఒక్కటే మార్గమన్నారు. ఈ సందర్భంగా ఐదు వస్తువులతో కూడిన ఆరోగ్య కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్, జిల్లా బాలల సంరక్షణ అధికారి హరీష్, సి డబ్ల్యూ సి చైర్మన్ ధనలక్ష్మి , సభ్యులు శ్రీనివాస్, రాజ్ కుమార్, కరుణ శ్రీ ,విజయలక్ష్మి వాల్మీకి ఆవాస కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఆరోగ్య భద్రత

**ప్రజాపక్షం/బోధన్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రైవేట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతతో పాటు ఆరోగ్య భద్రత కల్పిస్తానని పట్టాభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థీ ఆల్ఫోర్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ నరేంద్ రెడ్డి అన్నారు. బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో శనివారం బోధన్ పట్టభద్రుల ఓటర్ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను నియమించి భీపామ్ ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగ పట్టభద్రులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు ఆరోగ్య కార్డులు ఏర్పాటు చేసి ఆరోగోయ భద్రత కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఓటర్లు తనకు మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగా శంకర్, తహర్ బిన్ హందన్, అంతి రెడ్డి రాజిరెడ్డి, శరత్ రెడ్డి, దాము, ప్రైవేట్ విద్యా సంస్థల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.




## రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలు ప్రారంభం

**ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్:** నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కళాశాలల్లో రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ అన్నారు. ప్రభుత్వం ఇంటర్ పరీక్ష నిర్వహణను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్న ఉద్దేశంతో ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణా ఆదిత్య ఆదేశాల మేరకు జిల్లాలోని 82 పరీక్షా కేంద్రాలను మూడు బాగాలుగా విభజించడం జరిగిందని అన్నారు. మొదటి భాగంలో (స్పెల్) 40 పరీక్షా కేంద్రాలు, రెండవ భాగంలో 19 కేంద్రాలు, మూడవ (స్పెల్‌లో) భాగంలో 23 పరీక్షా కేంద్రాలను విభజించి జిల్లా పరీక్షల కమిటి ఆధ్వర్యంలో ఎలాంటి అవకతవకలకు, మాస్ కాపీలకు తావులేకుండా ప్రతి పరీక్షా కేంద్రాన్ని సిసి కెమెరాలు, జియోట్యాగింగ్ తూచా తప్పకుండా చేయాలన్న నిబంధనలతో ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. శనివారం జిల్లాలోని పలు కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి సభ్యులు చిన్నయ్య, రజియుద్దీన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాలు పనిచేస్తున్న విషయాన్ని స్వయంగా పరిశీలించి సమీక్షించారు.

ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. బాగా చదివే విద్యార్థులకు అన్యాయం జరగవద్దనే ఉద్దేశంతో సిసి కెమెరాల ద్వారా హైదరాబాద్ నుండి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:** ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరంలో ప్రస్తుతం ఉన్న అడ్మిషన్ల సంఖ్యను గణనీయంగా పెంచాడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులను ఆ కళాశాల పరిదిలోని ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక లెక్చరర్ ను నోడల్ అధికారి నియమకం చేసి అక్కడి పదవ తరగతి విద్యార్థులను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోనే విధంగా కార్యచరణ రూపొందించారు.అందులో భాగంగా శనివారం రోజు దిలావర్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శనివారం రోజున కెమిస్ట్రీ అధ్యాపకుడు నర్సయ్య ను నర్సాపూర్ జి ఉన్నత పాఠశాలకు,ఫిజిక్స్ అధ్యాపకుడు కృష్ణ కల్లూరు ఉన్న పాఠశాలకు,కామర్స్ అధ్యాపకుడు జైపాల్ తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతొ ముఖాముఖి నిర్వహించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందిస్తున్న గ్రూప్ వివరాలతో పాటు ఉచిత విద్య,ఉచిత పాఠ్య పుస్తకాలు,ఉపకార వేతనాలతో పాటు,ఒత్తిడి లేని విద్యను అందించేందుకు సమగ్రమైన ప్రణాళికలను తయారు అందిస్తున్నమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నర్సయ్య,కృష్ణ జైపాల్ పాల్గొన్నారు.





## తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పుల తడక

**ప్రజాపక్షం/సారంగపూర్:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వే ఓ తప్పుల తడక అని, పార్టీ పరంగా కాదని, 42శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ డిమాండ్ చేశారు. చైర్ పర్సన్ శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ల పెంపుదల కోసమే ఒసి జనాభా పెంపుదల అని, ఎస్‌కె ఎస్ సర్వేలో 8 శాతం ఉన్న ఒసిలు ఉంటే, ప్రసుతం సర్వేలో 15 శాతం జనాభా ఎట్లా పెరిగిందన్నారు. 2011నుండి 2014 వరకు గ్రోత్‌రేట్ 1శాతం అంటే ఏడాదికి నాలుగు లక్షలకు, పదేళ్లకు 40 లక్షలు పెరగాలని, కానీ ఇక్కడ యస్‌కెయస్ సర్వేకు ప్రసుతం సర్వే కు 21 లక్షల జనాభా తగ్గిందని, ఎస్‌సిజనాభా 1,70,000 తగ్గిందని, ఒసి జనాభా 7శాతం ఎట్లా పెరిగినట్లు సర్వేలో తెలిందన్నారు. 42శాతం రిజర్వేషన్ లాకై ప్రత్యేక బిల్లు పెట్టి, అసెంబ్లీ ఆమోదంతో , బిసి రిజర్వేషన్ బిల్లుకు చట్టభద్దత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాబు,రెడ్డి, సారంగపూర్ మండల అధ్యక్షులు తేలు రాజు, మండల ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి , నాయకులు వెంకటేష్, రామానుజన్ అరుణ్, అత్తినేని నరేష్, సంతోష్, భాస్కర్‌నాయక్, బండారి వెంకటేష్, బదినేని రవి, అలీమ్, తిరుపతినాయక్, మరిపెల్లి శేఖర్ పాల్గొన్నారు

## పరామర్శ



**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల పోచంపేట గ్రామానికి చెందిన నాయకులు కొంగరి లింగారెడ్డి తల్లి జగ్గవ్వ, గురునాథం రామన్న తల్లి లచ్చవ్వ అనారోగ్యంతో మరణించగా ఆయా కుటుంబ సభ్యులను శనివారం జగిత్యాల ఎంఎల్‌ఎ డా.సంజయ్‌కుమార్ పరామర్శించారు. వారి వెంట నాయకులు పిఎసిఎస్ చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తోడేటి శేఖర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి సుధాకర్‌రావు, మర్రిపెల్లి రాజేశం, గోపాల కిషన్, ఏనుగుల మల్లేష్ తదితరులు ఉన్నారు

## మాజీ మేయర్ అంజన్నకు ముడుపు



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని శనివారం కరీంనగర్ కార్పోరేషన్ మాజీ మేయర్ సర్దార్ రవీంధర్ సింగ్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రానున్న పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానం కోసం స్వతంత్ర అభ్యర్థిగా నిన్న నామినేషన్ వేసి ఈరోజు స్వామివారిని దర్శించుకొని, తన గెలుపు కోసం అంజన్నకు ముడుపు కట్టారు . ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణప్రసాద్, పర్యవేక్షకులు ప్రధాన అర్చకులు పాల్గొన్నారు

## పోలీసుల అదుపులో అనుమానితులు

**ప్రజాపక్షం/చందుర్తి :** మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని గుర్తు తెలియని దుండగులు శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం తలుపులు బద్దలు కొట్టి రికార్డులు, పుస్తకాలు దగ్ధం చేశారని సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.విచారణ చేపట్టిన ఎస్ఐ అంజయ్య నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు అనుమానిత యువకులను శనివారం అదుపులోకి తీసుకొని సాయంత్రం వరకు విచారించి తిరిగి ఆదివారం స్టేషన్ రావాలని ఆదేశించినట్లు సమాచారం.

## ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితం లభిస్తుంది




**ప్రజాపక్షం/బోధన్:**విద్యార్థులు ఇష్టపడి చదివితే పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని మాతృశ్రీ స్కూల్ కరస్పాండెంట్ దిగంబర్ రావు అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ఎఆర్ పంక్షన్ హాల్‌లో మాతృశ్రీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో పేర్వేల్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యా వికాస్ కరస్పాండెంట్ యార్లగడ్డ శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షలలో పదికి పది జిపిఎ ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మాతృశ్రీ విద్యా సంస్థల కరస్పాండెంట్ దిగంబర్ రావ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుకొని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే పరీక్షలలో మంచి ప్రతిభ కనబరుస్తారని అన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో గురుస్థానం గొప్పదని, అలాంటి గురువులను గౌరవించే బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ డైరెక్టర్ జయశ్రీ, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం..



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త యాదగిరి నవీన్ రావు సవిత దంపతుల ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త యాదగిరి నవీన్ రావుసవిత దంపతులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కళ్యాణ ఉత్సవంలో శ్రీ వెంకటేశ్వ సేవా సమితి సంఘ సభ్యులు వివిధ సేవా కార్యక్రమాలు చేశారు. విద్యార్థుల భక్తి పాటలు, నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మ ండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రా జం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ, బిసి సెల్ జిల్లా కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్‌గౌ డ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల కేశవ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దిలీప్‌రావు, డాక్టర్ కేశవ్‌రా వు, నాయకులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పట్టభద్రులు పట్టంకట్టాలి

### ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



**ప్రజాపక్షం /ఆర్మూర్:**తెలంగాణ యూనివర్సిటీని ఉస్మానియా యూనివర్సిటీకి ధీటుగా తీర్చిదిద్దుతా... కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత డాక్టర్ వుటుకూరి నరేందర్‌రెడ్డికి శనివారం ఆర్మూర్ మునిసిపల్ పట్టణ కేంద్రంలో ఆయనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. పెర్కిట్ బైపాస్ నేషనల్ హైవే వద్ద నరేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నేతలు, కార్యకర్తలు పట్టణంలోని ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి , మార చంద్రమోహన్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త నరేందర్‌రెడ్డిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కరీంనగర్‌లో జరిగే నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకంతో ఎమ్మెల్సీ బరిలో నిలిపినందుకు సిఎం రేవంత్ రెడ్డి, పిసిసిచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రాడ్యుయేట్లు తనకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు తగిన ఉద్యోగుల నియామకాలను అయ్యేవిధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు మార్కెట్ కమిటి ఛైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ ఛైర్మన్ షేక్ మున్ను, మాజీ మునిసిపల్ వైస్ ఛైర్మన్ లింబాగౌడ్, నాయకులు యువజన నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూములకు రిజిస్ట్రేషన్ చేసి నిరుపేదలను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/బోధన్:**వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద కేటాయించిన భూములకు రిజిస్ట్రేషన్ చేసి న్యాయం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని తాలూకా రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా గతంలో అర్హులైన వారికి భూ పంపిణీ పథకంలో అందించిన ఎన్ఎస్ఎఫ్ భూములకు రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు. 1994సంవత్సరం నుంచి మూడు విడతలుగా ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీ కూలీలుగా పని చేసిన పలువురితో పాటు అర్హులైన నిరుపేదలకు ఆరువేల ఎకరాల భూమి పంపిణీ చేశారన్నారు. నాటి ప్రభుత్వాలు ఈ భూములకు వివిధ కార్పొరేషన్ల ద్వారా బోర్ పంపిణీ పథకం కింద ఎకరాకు 5వేల చొప్పున చెల్లించి వారికి రిజిస్ట్రేషన్లు చేయించి ఇవ్వాలని ఆదేశించారు. కొందరు నిరుపేదలు అనివార్య కారణాల వల్ల సాగు చేసుకుంటున్న భూములకు రిజిస్ట్రేషన్లు చేయించుకోలేకపోయారని పేర్కొన్నారు. మరికొందరు ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఈ భూములను ఇతరులకు అమ్ముకున్నారని, ఏడాది కాలంగా రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో నిరుపేద కుటుంబీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించి నిరుపేదలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మిర్జాపూర్ సా యన్న, బాలరాజ్ సాయిలు,సంబాని ప్రసాద్ ,రాము పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఎమ్మెల్సీ కవిత పర్యటన

### బీరుపూర్ బ్రహ్మోత్సవాలకు హాజరు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** బిఆర్ఎస్ నాయకురా లు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు జగిత్యాల జిల్లాలో ప ర్యటించానున్నారు. ఇమేరకు పార్టీ శ్రేణులు ఆదివారం క విత షెడ్యూల్ ప్రకటించారు.ఫిబ్రవరి 9, 10 వ తేదీల్లో రె ండు రోజుల పాటు జగిత్యాలలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవి త పర్యటన ఉంటుందని పార్టీ శ్రేణులు తెలిపారు.నేటి సా యంత్రం 5. 30 గంటలకు జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మ ల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామినీకవి త దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నా రు.సాయంత్రం 6.30 కు బీర్‌పూర్ గ్రామంలో లక్ష్మీ నరసి ంహా స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామి వారి క ళ్యానోత్సవంలో ఎమ్మెల్సీ పాల్గొంటారు.అనంతరం బిఆర్ఎస్‌వినాయకుడు జక్కుల వెంకట్ వివాహ రిసెప్షన్ కు హాజరావుతారని నాయకులు తెలిపారు.సోమవారం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ నా యకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి కార్యకర్త లు, నాయకులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు స న్నద్ధం చేయనున్నారు.

## సిఐని సన్మానించిన మోకదెబ్బ జిల్లా కమిటీ..



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:**నిర్మల్ జిల్లా కేంద్రంలోని అబ్కారి సర్కిల్ కార్యాలయంలో నిర్మల్ నూతన అబ్కారి సిఐ గా బాధ్యతలు చేపట్టిన ఎన్.రంగాస్వామి ని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పుష్ప గుచ్చాము ఇచ్చి ఆత్మీయంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు,తెలంగాణ గౌడ సంఘాలజెఎసిరాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్,నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ప్లావల గోపిగౌడ్,రాష్ట్ర కమిటీ నాయకులు పడాల రాజేందర్ గౌడ్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస గౌడ్,జిల్లా నాయకులు,పీసర శ్రీనివాస్ గౌడ్,పాకాల చంద్రశేఖర్ గౌడ్,కొండ మురళి గౌడ్,తీగెల శ్రీనివాస్ గౌడ్,లతో పాటు పలువురు మోకుదెబ్బ జిల్లా నాయకులు పాల్గొన్నారు

## ఢిల్లీ విజయం చరిత్రాత్మకం

### ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్..



**ప్రజాపక్షం/బైంసా:**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయం సాధించడంతో ఆ విజయం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అవినీతిపరులను ప్రజలు ఇంటికీ సాగనంపుతార నడానికి ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమన్నారు.మూడో సారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జీరో లోనే ఉందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మేస్థితిలో లేరన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హయాంలో దేశం సుభిక్షంగా ఉందని,ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకున్నారన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు.కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలోనే ప్రజలు విసుగుచెందారని ఎమ్మెల్సీ ఎన్నికల తో పాటు,స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయడంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## రాజుర హైస్కూల్లో స్టడీ మెటీరియల్ పంపిణీ..

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**రాజుర గ్రామానికి చెందిన జిఎస్ఎఫ్ సభ్యులు నల్ల రమేష్ 10వ తరగతి విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్టడీ మెటిరియల్ పంపిణి చేశారు.రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే తమ దిశను ఎంచుకోవాలని క్రమశిక్షణ కలిగి ఉండాలని శ్రద్ధతో చదివి ఎదగాలని మరిన్ని సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి.ఎన్.ఎఫ్ వ్యవస్థాపకులు కదారి నరేష్ జి.ఎస్.ఎఫ్ సభ్యులు ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ ఉపాధ్యాయులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## స్తంభాలు తీయరు.. వాహనం నడవదు..



**ప్రజాపక్షం/నేరడిగొండ :**నేరడిగొండ మండలంలోని జాతీయ రహదారి 44 కొరటికల్ వద్ద గత సంవత్సరము సర్వీస్ రోడ్డుని నిర్మించారు.తరచూ ప్రమాదాలు జరగకుండా వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం నిర్మించారు.ఇది అంతా బాగున్నా సర్వీస్ రోడ్డుని నిర్మించారు.గాని స్తంభాలు తీయలేరు దరిమిలా వాహనాలు నడవడం లేదు రోడ్డు నిర్మించి ఉపయోగం లేకుండా పోయిందని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## పురాతన కాలంనాటి నాణాలు లభ్యం ..



**ప్రజాపక్షం/ముధోల్ :**ముధోల్ మండలం లోని లూటే మారుతి అనే వ్యక్తి స్థలంలో నూతన ఇంటి కొరకు గుంతు తవ్వతుండగా పురాతన కాలంనాటి నాణాలు బయల్పడ్డాయి.నాణాలు బయల్పడిన విషయం స్థానిక ఎస్సై సంజీవ్ కుమార్ కి తెలియజేయగా వారు తహసీల్దార్ శ్రీకాంత్ కు సమాచారం అందించారు. తహసీల్దార్ నాణాలు బయల్పడిన స్థలం వద్ద వెళ్లి ఆర్ఐ తో పంచనామా చేయించారు.పంచనామాలో 92 నాణాలు లభ్యమైనట్లు వివరాలు నమోదు చేసి ఖజానా శాఖ వారికి అప్పగించడం జరిగిందని తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.టి.ఓ జయరాం,ఆర్ఐ నారాయణ,తదితరులున్నారు.

# పరిపాలనలో పట్టు తప్పింది..!

కలెక్టరేట్ అవినీతి,అక్రమ సంబంధాలు..!!?

పాఠాలు నేర్పాల్సిన పంతులు..పాడు వేషాలు..

ఇలా జరుగుతూ పోతే ఎలా...!!?

**ప్రజాపక్షం/నిర్మల్‌ప్రతినిధి:**జిల్లా వ్యాప్తంగా పాలన వ్యవస్థ గాడి తప్పిందని,సరిదిద్దాల్సిన పాలనాధికారి స రిగా పట్టించుకోకపోవడంతో ఇన్ని అనర్థాలకు దారితీస్తుందని,జిల్లాలో కింది స్థాయి ఉద్యోగులు ఎటువైపు వెళ్తున్నారో ఏం చేస్తున్నారో కూడా తెలుసుకోలేనంత వ్యవస్థలు కుళ్ళిపోతున్నాయా..!? అవినీతికి అక్రమా లు,అక్రమ సంబందాలు లంచగొండితనం పెరిగిపోయింది.ఇంత జరుగుతున్నా కట్టడి చేయాల్సింది ఎ వరు..?ఏం జరుగుతుందో కూడా తెలుసుకోలేని స్థి తితో జిల్లా పాలనాధికారి ఉన్నారా..? జిల్లా కలెక్టరేట్ లోనే లంచాలు తీసుకుంటూ ఎసిబికి చికాక్రు.జిల్లా క లెక్టరేట్ లో సిసిగా పనిచేస్తున్న ఉ ద్యోగి అక్రమ సంబంధాలు పెట్టుకొని పోలీసులకు దొరికిపోయాడు..జిల్లా గింతగా దిగజారి ఒదా అనే కోణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు...?అధికారులే ఇలా వ్యవహరిస్తే ఎలా శిక్షించాల్సింది పో యి రక్షిస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి...?యు బిట్ కాయిన్ బిజినెస్ చేస్తూ ,పాఠశాలకు వెళ్లకుండా అక్రమ సంపాదన సంపాదించుకుంటూ విద్యా వ్యవస్థనే అగాధములోకి తీసుకువెళ్లిన ఉపాధ్యాయులపై గతంలో ఉన్న డీఈవో రవీందర్ రెడ్డి ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడం..రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు.తీసుకున్న వారే యూ బిట్ కాయిన్ లో పెట్టుబడులు పెట్టారని ఆధారాలతో ఇచ్చినా చర్యలు చేపట్టలేరు అనే విమర్శలు ఉన్నాయి.జిల్లాలోని ఉన్నత అధికారుల హస్తం ఉందని,తప్పు చేసిన కింది స్థాయి ఉద్యోగులను తప్పిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు.ఖానాపూర్ కు చెందిన ఐసిడిఎస్ సిడిపిఓ ప్రతినెల లక్షల రూపాయలు వసూలు చేస్తూ అక్రమంగా సంపాదిచుకుంటుందని.పైసలు ఇవ్వని అంగన్వాడీ టీచర్లపై అక్రమ సంబంధాలు అంటగడుతూ ఇబ్బందులకు గురి చేస్తుందని జిల్లా కలెక్టర్ కు నేరుగా ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు చేపట్టకపోవడం పరిపాలన అధికారి వ్యవస్థ ఎలా ఉందో తెలుస్తుంది.ఏదైనా రాజకీయంగా బలమైన ఒత్తిడి కొనసాగుతుందా..?ఎందుకు కొందరు రాజకీయ నాయకులు ఓ కీలక కాంగ్రెస్ పార్టీ నాయకుని వద్ద మంతనాలు జరిపి కేసును పక్కతోవ పట్టిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు.ఫోక్సో చట్టం కింద కేసు నమోదు అయినప్పటికీ దర్యాప్తుకు సహకరిస్త లేరు అంటూ పోలీసులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.విద్యా వ్యవస్థకే మాయని మచ్చ తెచ్చిన ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాల్సింది పోయి రక్షించడం వెనక జిల్లా ఉన్న తాధికారుల హస్తం ఏమైనా ఉందా లేదా రాజకీయ నాయకుల పలుకుబడితోనే కేసును దర్యాప్తు పేరుతో నీరు కారుస్తున్నారా అనే అనుమానాలు కూడా లేకపోలేదు.

## అవినీతిమయమైన ఆప్‌కు తగిన గుణపాఠం:ఏలేటి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపివిజయంపై బిజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని బలపరిస్తున్నారని,ఈ ఎన్నికలలో స్పష్టం అవుతోందని ఆయన అన్నారు.రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని అన్నారు.గతంలో ఆప్ పార్టీ తప్పుడు హామీలతో,అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడంతో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు.ఏ ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా,స్వచ్చమైన సుపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోదీని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.గతంలో తెలంగాణలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పట్ల ఆ ప్రభుత్వాన్ని ప్రజలు ఎలా గద్దె దించారో,ప్రస్తుతం ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలు అలాంటి తీర్పే ఇచ్చారని,రాబోవు రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు.రాష్ట్రంలో ప్రజలు బిజెపి వైపు చేస్తున్నారని,10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పాలన మాదిరిగానే కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నదని,ప్రజలు కాంగ్రెస్ పార్టీని చీదరించుకుంపటన్నారని అన్నారు.తెలంగాణలో రాబోయేది రామ రాజ్యమే అని ఎమ్మెల్యే అన్నారు.ఏడాది పాలనలోనే ప్రజా వ్యతిరేకత పెరిగిపోయిందని,రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు.

## 'కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'సమావేశం



**ప్రజాపక్షం/ మందమర్రి:** ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సిఎంఒఐ కార్యవర్గ సభ్యులు నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై జిఎం దేవేందర్‌కు మెమోరండం అందజేశారు. ఈ మెమోరండంలో పలు అంశాలు ప్రస్తావిస్తూ అధికారులు అందిరికి జీతంలో భాగమై పెర్ఫార్మన్స్ రిలేటెడ్ పే పిఆర్‌సి కోల్ ఇండియా చెల్లించినప్పటికి సింగరేణిలో చెల్లించకపోవడం, గతంలో అధికార సంఘంలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అగానే సింగరేణి సంస్థ భవిష్యత్తు పురోభివృద్ధికి, ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి లక్ష్య సాధనకు నిర్ధేశికత్వం చేసే అతి ముఖ్యమైన ఫంక్షనల్ డైరెక్టర్స్ విషయంలో కొనసాగుతున్న అనిశ్చత స్థితి తొలగేలా న్యాయమైన నిర్ణయం తీసుకునేలా పనిచేసే అధికారులకు భరోసా ఇస్తూ లక్ష్య సాధన దిశగా తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిఎంఒఎఐ అధ్యక్షులు రమేష్, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాక్షుడు నాగవర్ధన్, జాయింట్ సెక్రటరి ఆర్.నరేష్, జాయింట్ సెక్రటరి కె.రవి, ఉన్నారు.

## అటవీ సంరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి




**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** అటవీ సంరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ అన్వర్ ఉర్దూ పాఠశాల విద్యార్థులు సిర్పూర్ (టి) రేంజ్ పరిధిలోని చింతకుంట ఫారెస్టులో పర్యటించారు. పర్యటనలో భాగంగా సోలార్ కుంట, చెక్ డ్యాం, భూపాలపట్నం , వ్యూ పాయింట్ తదితర ప్రదేశాలను సందర్శించారు. అటవీ మార్గంలో పర్యటిస్తూ పలు చెట్లు,పక్షులు, జంతువులు అడుగులను ఆసక్తిగా గమనించారు. ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్ అటవీ సంరక్షణ, వన్యప్రాణి సంరక్షణ కొరకు అటవీ సిబ్బంది చేస్తున్న పనులు, తీసుకుంటున్న చర్యల గురించి తెలియచేస్తూ అటవీ సంరక్షణ ప్రాధాన్యతను తెలిపారు. భవిష్యత్ తరాల మనుగడకు అటవీ సంరక్షణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ప్రసాదరావు, బీట్ అధికారులు మల్లికార్జున్, రవీనా, వాచర్లు ఇర్ఫాన్, భీంరావు, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## నందిపేట్‌లో బిజెపి సంబరాలు

**ప్రజాపక్షం/నందిపేట్ :**నందిపేట్ మండల కేంద్రంలో శనివారం ఢిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో కాషాయ జెండా కైవసం చేసుకోవడంతో మండల బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఢిల్లీలో కాషాయ జెండా కైవసం చేసుకోవడం మన తెలంగాణలోను కాషాయ జెండా ఎగురవేయాలని నందిపేట్ పట్టణ కేంద్రంలో టపాసులు పేల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగ సురేష్, నందిపేట్ మండల సీనియర్ నాయకులు, ప్రధాన కార్యదర్శి సూది సాయికుమార్, మాజీ ఎంపిటిసి గాండ్ల నర్సాగౌడ్, వెల్మన్ నరేందర్, గడ్డం చిన్నారెడ్డి, వడ్ల భోజన్న, దమ్మాయి సుధాకర్, అబ్బి గంగారాం, పుల్లూరి గంగాధర్ గౌడ్, షాపూర్ కృష్ణ, ఐలాపూర్ రమేష్, మంగళారపు నవీన్, నాలేశ్వర్ గంగాధర్, నాగ తారక్, వెల్మల్ నరేందర్, గద్దె రవి పాల్గొన్నారు.

## బాన్సువాడలో బిజెపి సంబరాలు

**ప్రజాపక్షం/బాన్సువాడ:**భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్తానిక అంబేడ్కర్ చౌరస్తాలో బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత దేశ రాజధానిలో బిజెపి జెండా ఎగురవేయడం జరిగిందని, దేశంలో ఎక్కడ ఎన్నికలు నిర్వహించినా బిజెపి పట్ల ప్రజలు విశ్వాసంతో ఓట్లు వేసి బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించడం జరుగుతుందని మోడీపైన దేశ ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని అందుకే ఎక్కడ ఎన్నికలు నిర్వహించినా ఢిల్లీ నుంచి గల్లి వరకు బిజెపి విజయం సాధిస్తుందని వచ్చే స్తానిక సంస్తల ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తారని వారన్నారు. దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పోయిందని, దానికి ఉదాహరణ ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పు అని బిజెపి నాయకులు అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, గంగారెడ్డి, చిరంజీవి, శంకర్ గౌడ్, చిదుర సాయిలు, లక్ష్మి నారాయణ, చీకట్ల రాజు, వెంకట్, ఉమేష్, సిద్ధార్థ, అశ్విన్, శంకర్, భాస్కర్ రెడ్డి, అరుణ్ కుమార్, సుధాకర్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మట్టి తరలించిన రైతుకు జరిమానా

**ప్రజాపక్షం / చందుర్తి :** మండలం లోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల మల్లయ్య అనే రైతు గ్రామంలోని 132 సర్వే నంబరులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలించడంతో సదరు రైతుకు రూ.11000 జరిమాన విధించినట్లు చందుర్తి డిప్యూటి తహసిల్దార్ శ్రీలత తెలిపారు.రైతులు తమ సొంత పొలం నుండి మట్టి ని తీయాలన్న సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలని లేకపోతే సదరు రైతులతో పాటు మట్టి తరలింపునకు వినియోగించే వాహనాలపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సారంగాపూర్‌లో బిజెపి నాయకుల సంబరాలు ..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :**ఢిలీంలలోబిజెపి భారీ మెజార్టీతో గెలవటంతో సారంగాపూర్ అంబేద్కర్ కూడలి లో ఆ పార్టీ నాయకులు శనివారం సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బాణసంచాలు పేల్చి,స్వీట్లు పంచుకున్నారు.గతంలో ఆప్ తప్పుడు హామీలిచ్చి అవినీతిమయమైపోయిందన్నారు.ప్రజలను మోసం చేసిన అప్ని ఢిల్లీ ప్రజలు తిరస్కరించారని అన్నారు.ఈ సంబరాల్లో బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు..

**ప్రజాపక్షం/కడం :**దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా బిజెపి కడం మండల అధ్యక్షుడు కాసవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రోజున సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కళ్లెం రమణారెడ్డి,గరిగే ధీరజ్,ధర్మపురి తిరుమలయ్య,ముల్కీ కృష్ణ శ్రీ రామ్,మాజీ మండల అధ్యక్షుడు రవీందర్ గౌడ్,ధర్మాజీ కిష్టయ్య,బూత్ అధ్యక్షుడు ధర్మాజీ రమేష్,తోట రాజేష్,రంజిత్,కార్తీక్ సీనియర్ నాయకులు వేణు,నల్ల గొండ,ప్రసాద్,భూమన్న పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పని చేయాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :**కొద్ది రోజులలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతి బిజెపి కార్యకర్త దృష్టి సారించి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ పలు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జీలను, కార్యకర్తలను కలిసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. వీరి వెంట బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:**ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్‌టిసి డిపో జెఎసి చైర్మన్ టి. దివాకర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక బస్ డిపో ఎదుట కార్మికులతో కలిసి వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సిలను చెల్లించాలని, ఆర్‌టిసిలో ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ నెలలో జరిగే ఆర్‌టిసి కార్మికుల నిరసన సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మ ణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ సంఘం నాయకుడికి పరామర్శ

**ప్రజాపక్షం/అంతర్గాం** : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, అంతర్గాం బర్మా, శ్రీలంక కాందిశీకుల సంఘం అధ్యక్షుడు ఇండిబెల్లి రవీందర్‌కుమార్‌ను ఎన్టీపీసీకి చెందిన ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎన్‌బిసి సభ్యుడు బాబర్ సలీంపాషా శనివారం పరామర్శించారు. రవీందర్‌కుమార్‌కు ఇటీవల బైపాస్ సర్జరీ కావడంతో అతను త్వరగా కోలుకోవాలని టీటీఎస్ కాలనీలోని అతడి ఇంటికి వచ్చి పరామర్శించారు. రవీందర్‌కుమార్ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాబర్‌సలీంపాషా వెంట స్థానిక నాయకులు అబ్దుల్ తాజోద్దీన్, కాంపెల్లి నర్సయ్య,కె.రాజు, రవి, ఇ.రామకృష్ణలు ఉన్నారు.

## తాళం వేసిన ఇంట్లో దొంగతనం

**ప్రజాపక్షం/చొప్పదండిః** తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటన కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని విజయనగరం కాలనీలో జరిగింది. చొప్పదండిలోని విజయనగరం కాలనీకి చెందిన సామల తిరుపతి ఈ నెల 3న వారి అత్తమ్మ చనిపోవడంతో ఇంటికి తాళాలు వేసి హుస్నాబాద్ వెళ్లారు. తిరిగి ఈ నెల 7న ఇంటికి చేరుకోగా కాంపౌండ్‌వాల్ గేటు తాళం వేసి ఉండగా ఇంటి తలుపులకు వేసిన తాళం పగలగొట్టి ఉంది. అనుమానంతో లోపలికి వెళ్లి చూడగా హాలు, బెడ్‌రూంలలో సామాన్లు చిందర వందరగా పడి ఉండి బీరువాలో గల బంగారు బ్రాస్‌లెట్, ఉంగరం, రెండు జతల వెండి పట్టగొలుసులు, కొంత నగదు మొత్తంగా రూ.96 వేలు విలువైనవి దొంగతనం జరిగింది. సామల తిరుపతి ఫిర్యాదు మేరకు చొప్పదండి ఎస్‌ఐ గొల్లపల్లి అనూష కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఇల్లు వదిలి ఊరికి వెళ్లాల్సి వస్తే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇచ్చి వెళ్లాలని, పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి

**ప్రజాపక్షం/ హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యాక్షురాలుగా హుజురాబాద్ పట్టణానికి చెందిన లంకదాసరి లావణ్య ప్రవీణ్‌ను నియమిస్తు రాష్ట్ర మహిళా కాం గ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి నియామకపు ఉత్తర్వులు అందజేశారు. లావణ్య మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు రానున్న రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ నియమాకానికి సహకరించిన బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఒయు, డయాలసిస్ యూనిట్ల తరలింపునకు ప్రణాళిక

(1వపేజీ తరువాయి)

కలెక్టర్‌మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో 57 కోట్లతో నూతన ఆసుపత్రి భవనం నిర్మించేందుకు గాను పాతపడిపోయిన ఆసుపత్రి కూల్చివేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని, పాత భవనంలో ఉన్న ఓపి కాంప్లెక్స్, డయాలసిస్ యూనిట్ లను ఎంసిహెచ్ ఆసుపత్రి లోకి తరలించాలని కలెక్టర్ తెలిపారు.ఎంసిహెచ్ ఆసుపత్రి పరిశీలించిన కలెక్టర్ ఎక్కడ ఓపి కాంప్లెక్స్, డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేసే అవకాశం ఉందో పరిశీలించి 3 రోజుల్లో తుది ప్రణాళిక తయారు చేయాలని, తరలింపు ప్రక్రియ చేపట్టి పాత భవనం కూల్చివేత పనులు ప్రారంభమయ్యేలా కార్యాచరణ రూపొం



దించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ బొంపల్లి పెద్దగుట్ట లోని మిషన్ భగీరథ ఇంటర్మీడియట్ పంపింగ్ స్టేషన్ ను పరిశీలించారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆరు మండలాలు, పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు పంపింగ్ స్టేషన్ నుంచి త్రాగు నీరు సరఫరా జరుగుతుందని, రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా సజావుగా నీటి సరఫరా జరిగేలా చూడాలని, పంపింగ్ స్టేషన్లో ఏవైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, డాక్టర్ వాసు దేవ రెడ్డి, ఈఈ మిషన్ భగీరథ పూర్ణ చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయండి

(1వపేజీ తరువాయి)



గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభోత్సవం నాటికి మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఎప్పటికప్పుడు మొక్కలకు నీరును,పోషకాలను అందిస్తూ, మొక్కల ఎదుగుదలను పరిశీలిస్తూ ఉండాలన్నారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉన్నాయని నిర్వాహకులను అభినందించారు.ఎల్లప్పుడు పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు.అంగన్వాడీలో పిల్లలను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు,పెయింటింగ్స్ తదితర సౌకర్యాలపై అంగన్వాగడీ టీచర్‌ను అభినందించారు. అంగన్వాడీ పరిసరాల్లో నిరంతరం మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలన్నారు.చిన్న పిల్లలతో అదనపు కలెక్టర్ సరదాగా గడిపారు.ఆ తర్వాత గ్రామంలో గల చెత్త సెరిగేషన్ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.నరిగేషన్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.నిర్మల్ సిడిపిఓ నాగమణి,పంచాయతీ కార్యదర్శి శ్రావణ్,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మహేష్,అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

## రాంగ్‌రూట్‌లో నడిపితే వాహనం సీజ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి పట్టణంలో ప్రధాన రహదారులపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతు, గాయల పాలు అవుతున్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని , శనివారం రోజున ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాంగ్ రూట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాంగ్ రూట్ లో వెళ్తున్న 74




మంది వాహనదారుల కు జరిమానాలు విధించడం జరిగింది. అనంతరం వారికి అవగాహన కల్పించారు .దగ్గరే కదా.. రాంగ్ రూట్ లో వెళ్దాం, ఏమీ కాదులే అని అనుకుంటున్నారా? అర్జంట్ పని ఉంది రాంగ్ రూట్ లో ప్రయాణం చేయడం చాలా మీతో పాటు ఎదుటి వాహనదారులకు చాలా ప్రమాదం అని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు సీఐ తెలిపారు. గత జనవరి మాసంలో నెల రోజులు అవగాహన అన్ని వర్గాల ప్రజలకు కల్పించినామని పట్టణం లో ని జంక్షన్ లలో రాంగ్ రూట్ లో వెళ్లరాదని ఫ్లెక్సీ లు కూడా ఏర్పాటు చేసిన ప్రజలలో మార్పు రావటం లేదని, రేపటి నుండి ఎవరినైనా రాంగ్ రూట్ ప్రయాణం చేస్తే బారీగా జరిమానాలు విధించడం తో పాటుగా వాహనాలు సిజ్ చేయడం జరుగుతుందని ,రాంగ్ రూట్ వెళ్లే వారి వలన సరైన మార్గంలో వెళ్లే వారికి ప్రమాదం ఉందని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

## 11 నుండి వేంకటేశ్వరుడి జాతర

**ప్రజాపక్షం/ రెబ్బెన :** మాఘశుద్ధ పౌర్ణమిని పుస్కరించుకొని ఈనెల 11,12,13 తేదీలలో జరిగే గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కల్గకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా ఎస్‌పి డివి శ్రీనివాసరావుతో కలిసి గంగాపూర్ జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో భక్తులకు సరిపడా ఏర్పాట్లు ఘనంగానే చేయాలని ముఖ్యంగా మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. జాతరలో శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు చేయాలని సూచించారు. జాతరలో తాత్కాలిక మరుగుదొడ్లను మరిన్ని ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులో ఉండాలన్నారు. జాతరలో రెండో రోజైన రథోత్సవం నాడు భక్తుల రద్దీ ఎక్కువ కానుండడంతో ఆరోగ్య కేంద్రాలు రెండు ఏర్పాటు చేయాలని జాతరలో మందులు కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. గత సంవత్సరం రైల్వే గేటు నుండి గంగాపూర్ ఆలయం వరకు ట్రాఫిక్‌తో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని, గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని మొదట నుంచే రోడ్లపై ట్రాఫిక్ నియమాలు పాటించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి డివి శ్రీనివాసరావు తెలిపారు. సుమారు ఇద్దరు డిఎస్‌పిలు, ఆరుగురు సిఐలు, 300 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు.

## జెన్‌కో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని జెన్‌కో ఆర్‌టిఎస్‌బి థర్మల్ విద్యుత్తు కేంద్రం పరిపాలన కార్యాలయంలో తెలంగాణ ఎలక్ట్రిసిటి ఎస్‌సి, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌లను బిథర్మల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ పి.విజేందర్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిథర్మల్ ఇంజినీరింగ్ అధికారులతో పాటు అసోసియేషన్ సభ్యులు కె.శేఖర్, ఎల్.మోహన్, ఎం.రాజ్‌కుమార్, ఎ.కరణ్‌కుమార్, టి.రవీందర్, అరుణ్‌కుమార్, పి.శంకర్, దుర్గయ్య, పురుషోత్తం, రమేష్, అన్వేష్‌లు పాల్గొన్నారు.

## అంతర్గాంలో క్రికెట్ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభించారు. రామగుండం తహసీల్దారు తూము రవీందర్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్ అంగోతు రవి కుమార్ నాయక్, వైస్ ఛైర్మన్ సాయికుమార్, కార్యదర్శి శ్రీకాంత్, గోలివాడ మాజీ సర్పంచి ధర్ని రాజేష్, కోల ప్రణీత్‌గౌడ్, కరుణాకర్, సాయికుమార్, ట్రస్టు సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

